A1 TV NEWS

నేటి ఆంధ్రప్రగతి

APTEL 2023/16425

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 190 మంగళవారం 13 ఫిబ్రవరి 2024 పేజీలు 4. వేల :4 /

## జగన్ ఇచ్చిన ఆఫర్ పై

# బిజెపి తర్జనభర్జన..!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 12:

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు మూడు రోజుల కిందట అమిత్ షా, జేపీ నడ్డాలతో ఢిల్లీలో సమావేశం అయ్యారు. ఈ భేటీ తెలుగుదేశం పార్టీ ఎన్డీఏలో చేరిక అంశంపై మాత్రమేనని ప్రత్యేకంగా చెప్పాల్సినపని లేదు.ఆయన ఢిల్లీలో ఉండగానే జగన్ పరుగున ఢిల్లీకి వెళ్లి ప్రధానితో భేటీ అయ్యారు. వెంటనే .. వైసీపీ అధినేత జగన్ ఎన్డీఏలో చేరుతారన్న అంశంపై కొంత కాలంగా ఢిల్లీ వర్గాల్లో విస్తృతంగా ప్రచారం లో ఉంది. అయితే రాజకీయ సిద్ధాంతాలు, ఓటు బ్యాంకుల పరంగా చూస్తే.. బీజేపీ, జగన్ పొత్తులు అనేవి సరిపడవు. అదే చేస్తే రాజకీయంగా జగన్మోహన్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్నట్లేనని ఎక్కువ మంది విశ్లేషిస్తున్నారు.జగన్ మోహన్ రెడ్డి ప్రదాన ఓటు బ్యాంక్ ముస్లింలు, దళితులు. వీరిలో బీజేపీపై వ్యతేరికత ఎక్కువగా ఉంటుంది. ఇప్పుడు బీజేపీతో జగన్మోహన్ రెడ్డి కలిస్తే వారిలో ఓ పది శాతం కాంగ్రెస్ వైపు మళ్లినా జగన్ కు జరిగే నష్టాన్ని అంచనా వేయడం కష్టం. కానీ రాజకీయాల సమీకరణాలు కేవలం ఈ ఓటు బ్యాంక్ రాజకీయాల మీదనే ఆధారపడి ఉండవు. అంతకు మించిన ఎక్స్ ట్రా అంశాలు కూడా ఉంటాయి అందుకే జగన్మోహన్ రెడ్డి ఎన్డీలో చేరేందుకు తన ఆసక్తిని బీజేపీ హైకమాండ్ ముందు పెట్టారని చెబుతున్నారు.టీడీపీ, జనసేనతో కలిసి బీజేపీ ఎన్నికలకు వెళ్తే ఆ తర్వాత తాను ఎదుర్కొబోయే రాజకీయ పరిణామాలను ఊహించడం కష్టమని.. అలాంటి కష్టం రాకుండా ఉండాలంటే.. ఖచ్చితంగా మూడో సారి కేంద్రంలో అధికారంలోకి వస్తున్న బీజేపీ అండ ఉండాలని జగన్ గట్టిగా భావిస్తున్నారు. అందుకే..





రాజకీయంగా ఏపీలో తనకు నష్టం జరిగినా సరే.. బీజేపీ అండ ఉండేందుకు ఎన్డీఏలో చేరేందుకు సిద్ధమయ్యారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇదే విషయాన్ని ప్రధానమంత్రి ముందు ప్రతిపాదించారని.. ఇక బీజేపీ నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెబుతున్నారు. బీజేపీతో శత్రుత్వం తెచ్చుకునే పరిస్థితి లేకుండా రాజకీయంగా నష్టం లేకుండా ఎన్డీఏ కూటమిలో చేరేందుకు జగన్ సిద్ధమయి ఉంటే.. బీజేపీ చేర్చుకుంటుందా లేదా అన్నది కీలక అంశం. చేర్చుకునేందుకు సిద్ధమైతే ఏపీలో రాజకీయాలు భిన్నంగా మారతాయి. అప్పుడు బీజేపీ, వైసీపీ వర్సెస్ టీడీపీ, జనేసన అన్నట్లుగా మారుతాయి.

## జగన్‌ను గద్దె దింపే వరకు

# నిద్ర పోను.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 12:.

ఏపీ సీఎం , తన సొంత అన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పదవి నుంచి దించేస్తానని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శపథం చేశారు.రోజురోజుకూ స్పీడు, విమర్శల వాడి పెంచుతున్న షర్మిల తీరు ఏపీలో హాట్ టాపిక్ గా మారింది. రాజకీయం ఏ మలుపు తిరుగుతుందో అన్న చర్చ జరుగుతోంది. తిరుపతి జిల్లా నగిరి నియోజకవర్గంలో పర్యటించిన వైఎస్ షర్మిల రోడ్ షోలో పాల్గొని బహిరంగ సభలో మాట్లాడారు. ముందు రోజాను ఆ తర్వాత జగన్ ను విమర్శించారు. మధ్యలో కేసీఆర్ తో కలిసి చేసిన లంచ్ పొలిటిక్స్ ను కూడా మిక్స్ చేసి.. తన సబ్జెక్ట్ ను చాటుకున్నారు.తన అన్న జగనన్న ఓ నియంత.. త్వరలోనే గద్దె దింపుతానని, ఇది నా శపథం అంటూ వ్యాఖ్యలు చేశారు వైఎస్ షర్మిల. తెలంగాణ రాష్ట్రంలో నియంత కేసీఆర్ ను గద్దె దింపానని, ఏపీలోనూ నియంతను గద్దె దింపి తీరుతానని తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి సీఎం జగన్ కు నక్కకు నాగ లోకానికి ఉన్నంత వ్యత్యాసం ఉందని వైయస్ షర్మిల వ్యాఖ్యలు చేశారు. ఎక్కడ చూసినా దోచుకోవడం తప్ప వేరే కనిపించడం లేదన్న షర్మిల ఇటువంటి ప్రభుత్వం మనకు అవసరమా? అన్నారు.జబర్దస్త్ రోజా తనపై రెచ్చిపోతోందని.. జబర్దస్త్ గా దోపిడీలో మాత్రం తగ్గడం లేదని సెటైర్లు వేశారు షర్మిల. కేసీఆర్ తో కలిసి భోజనాలు చేసిన జగన్, రోజా ఆంధ్ర హక్కులను నీరుగార్చారని ఫైరయ్యారు.



## మారిన చంద్రబాబు

# లెక్కలు..

## ఒక కుటుంబానికి ఒకటే సీటు..!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 12 :

తెలుగుదేశం ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న నాయకులు చాలామంది ఉన్నారు. మధ్యలో కొందరు ఇతర పార్టీల్లోకి వెళ్ళినా.. తిరిగి వచ్చేసిన వారు ఉన్నారు.దాదాపు ఆరుపదుల వయసు దాటిన నేతలంతా ఎన్నికల్లో చివరి అవకాశం కల్పించాలని చంద్రబాబును కోరుతున్నారు. మరోవైపు తమ వారసులను పోటీ చేయించాలని చూస్తున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఓ 10 కుటుంబాలు రెండు టిక్కెట్లు చొప్పున ఆశిస్తున్నాయి. కానీ అది కుదిరే పని కాదని చంద్రబాబు తేల్చేస్తున్నారు. కుటుంబానికి ఒక్క టికెట్ మాత్రమేనని తేల్చి చెబుతున్నారు. ఈ విషయంలో కింజరాపు ఎర్రం నాయుడు కుటుంబానికి ప్రత్యేక మినహాయింపు ఇవ్వాల్సిన పరిస్థితి ఉందని చెప్పుకొస్తున్నారు. దీంతో సూపర్ సీనియర్ నేతలంతా బాధతో ఉన్నారు.

తెలుగుదేశం పార్టీలో చింతకాయల అయ్యన్నపాత్రుడు, జెసి దివాకర్ రెడ్డి, పరిటాల సునీత, కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి, కేఈ ప్రభాకర్ రెడ్డి, పూసపాటి అశోక్ గజపతిరాజు కుటుంబాలు రెండు టికెట్లు కోసం ఆశిస్తున్నాయి.కానీ చంద్రబాబు నుంచి ఆ స్థాయిలో స్పందన రావడం లేదు. ఈ ఎన్నికల్లో విపరీతమైన పోటీ, పొత్తుల్లో భాగంగా సీట్ల సర్దుబాటు చేయాల్సి ఉండడం.. తదితర కారణాలతో కుటుంబానికి ఒక్క టికెట్ మాత్రమే ఇవ్వగలనని చంద్రబాబు తేల్చి చెబుతున్నట్లు తెలుస్తోంది. ఎంపీ సీటు కావాలో.. ఎమ్మెల్యే సీటు కావాలో తేల్చుకోవాలని వారికే అడుగుతున్నట్లు సమాచారం.చింతకాయల అయ్యన్నపాత్రుడు నర్సీపట్నం అసెంబ్లీకి, కొడుకు విజయ్ అనకాపల్లి ఎంపీ టికెట్ అడుగుతున్నారు. పరిటాల సునీత రాప్తాడులో, కొడుకు శ్రీరామ్ ధర్మవరంలో టికెట్ కావాలని పట్టుబడుతున్నారు. కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి తనకు కర్నూలు ఎంపీ సీటు, భార్య సుజాతమ్మకు ఆలూరు టిక్కెట్ కావాలని కోరుతున్నారు. కేఈ ప్రభాకర్ రెడ్డి సోదరులు డోన్ అసెంబ్లీ సీటును ఆశిస్తున్నారు. కేఈ కృష్ణమూర్తి కొడుకు శ్యాంబాబు పత్తికొండ నుంచి పోటీ చేయాలని భావిస్తున్నారు. పూసపాటి అశోక్ గజపతిరాజు విజయనగరం ఎంపీగాను, కుమార్తె అదితి గజపతిరాజు విజయనగరం ఎమ్మెల్యేగా పోటీ చేయాలని భావిస్తున్నారు. అటు జేసీ దివాకర్ రెడ్డి కుటుంబంలో పవన్ రెడ్డి, అస్మిత్ రెడ్డి ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు కావాలని పట్టుబడుతున్నారు. అయితే పొత్తులో భాగంగా జనసేన, బిజెపికి 40 అసెంబ్లీ స్థానాలు, పది పార్లమెంట్ స్థానాలు త్యాగాలు చేయాల్సి ఉంటుంది. ఇప్పుడు కుటుంబానికి రెండు టికెట్లు ఇస్తే.. మిగతా నాయకులు అసంతృప్తి చెందే అవకాశం ఉంది. అందుకే అటువంటి అవకాశం ఇవ్వకుండా.. కుటుంబానికి ఒకటే టికెట్ అని చంద్రబాబు తేల్చి చెబుతున్నారు. దీంతో సీనియర్లకు ఇది మింగుడు పడని విషయంగా మారింది.



## బిజెపి షరతులు

# బాబుకు దిమ్మ తిరుగుతోందా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 12:

ఏపీలో బీజేపీ బలం అంతంత మాత్రం. అది అందరికీ తెలిసిన సత్యం. కానీ ఆ పార్టీ ఏపీలో విశేషంగా ప్రభావం చూపుతోంది. కేంద్రంలో అధికారంలో ఉండటంతో అన్ని రాజకీయ పక్షాలతో డబుల్ గేమ్ ఆడుతోంది.ఏపీలో బలం లేకపోయినాఇక్కడ పరిస్థితులను తన గుప్పిట్లో పెట్టుకుంది. ప్రస్తుత పరిస్థితుల్లో టీడీపీ, వైసీపీ, జనసేన లు బీజేపీ స్నేహాన్ని కోరుకుంటున్నాయి. పొత్తు కోసం ప్రాంతీయ పార్టీలు పరితపిస్తున్నాయి.

చంద్రబాబుతో అమిత్ షా భేటీ అయిన తర్వాత ఇరు పార్టీల ప్రకటన కోసం రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. కానీ అటు జనసేన, ఇటు టీడీపీ ఈ విషయంపై గుంభనంగా ఉన్నాయి. మరోవైపు పొత్తుపై ప్రభావం చూపే ఎటువంటి వ్యాఖ్యలు చేయొద్దంటూ ఆదేశించారు. ఒకవేళ అభిప్రాయాలు ఉంటే తనకే చెప్పాలని సూచించారు. ఇదిలా ఉండగా పొత్తుల్లో సింహభాగం నష్టం తమకేనని ఉన్న స్థానాలు కోల్పోవాల్సి వస్తుందని పొత్తులో భాగంగా త్యాగం చేయాల్సి ఉంటుందని టీడీపీ నేతలు భావిస్తున్నారు. ఇంకా బీజేపీతో స్పష్టత రాలేదని చెబుతున్నా.. అటు జనసేనతో కొన్ని.. ఇటు బీజేపీతో మరికొన్ని సీట్లు కోల్పోవాల్సి రావడంతో తెలుగు తమ్ముళ్లు ఆందోళన చెందుతున్నారు. జనసేన వరకు ఓకే కానీ.. బీజేపీతో పొత్తు వద్దని మెజార్టీ సీనియర్ నాయకులు అభిప్రాయపడుతున్నారు. అందుకే బీజేపీ కలిసి వస్తోందన్న జోష్ కంటే ఆందోళనే వారిలో ఎక్కువగా కనిపిస్తోంది.

అయితే గతంలో మాదిరిగా మేం ఇదిస్తాం మీరు ఇది తీసుకోండి అంటే తీసుకునే పరిస్థితుల్లో బీజేపీ లేదు. వాళ్లు అడిగితే ఇవ్వలేను అని చంద్రబాబు కూడా కఠినంగా చెప్పలేరు. కొద్దో గొప్పో జనసేన సర్దుకుపోతుందేమో కానీ బీజేపీలో అలాంటి ఉద్దేశం అయితే లేనట్లుగా కనిపిస్తోంది. ఇంతకీ చంద్రబాబుకి



అమిత్ షా పెట్టిన షరతులపైనే టీడీపీ నాయకులు భయపడుతున్నారు. ఎందుకంటే బిహార్ లో నితీశ్ తో కానీ.. కర్ణాటకలో జేడీఎస్ తో కానీ తనకు అనుగుణంగా అమిత్ షా చర్చలు జరిపి తన దారిలోకి తెచ్చుకున్నారు తప్ప వాళ్ల ట్రాప్ లో బీజేపీ పడలేదు. మరి ఏపీలో ఏం జరుగుతుందో?

## సూపర్ సిక్స్ పథకాలను

# జనంలోకి తీసుకెళ్లండి- నారా లోకేష్.

ఆంధ్ర ప్రగతి శ్రీకాకుళం ఫిబ్రవరి 12:

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన శంఖారావం యాత్ర ఉత్సాహంగా సాగుతోంది.రెండోరోజు నరసన్నపేట, శ్రీకాకుళం, ఆముదాలవలస నియోజకవర్గాల్లో పర్యటన చేపట్టారు. శ్రీకాకుళంలో నిర్వహించిన శంఖారావం సభలో వైసీపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఉత్తరాంధ్రలో ఎక్కడ భూమి కనిపిస్తే అక్కడ ఆక్రమిస్తున్నారని వైసీపీ నేతలపై ఆరోపణలు చేశారు. రామతీర్థంలో జరిరిగిన ఘటనపై జగన్ సర్కార్ అసలు పట్టించుకోలేదన్నారు.

ఉత్తరాంధ్రకు జగన్ ఒక్క పరిశ్రమ అయినా తీసుకొచ్చారా? అని లోకేశ్ ప్రశ్నించారు. రైల్వే జోన్‌కు అవసరమైన భూములు కూడా ఇవ్వలేదని విమర్శించారు. వైసీపీకి 31 మంది ఎంపీలున్నా ప్రత్యేక హోదా కోసం పోరాడలేదు. కేసుల మాఫీ కోసం ఎంపీలను ఢిల్లీలో తాకట్టు పెట్టారని విమర్శించారు. మరో రెండు నెలల్లో టీడీపీ-జనసేన ప్రభుత్వం వస్తుందని నారా లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు వైసీపీ పాలనలో జరిగిన ఆక్రమాలపై విచారణ జరిపిస్తామని స్పష్టంచేశారు. విశాఖపట్నంలో రూ. 500 కోట్లతో సీఎం వైఎస్ జగన్ ప్యాలెస్ కట్టుకుంటున్నారని తెలిపారు. తాడేపల్లి గేట్లు బద్దలయ్యే సమయం ఆసన్నమైందని తేల్చిచెప్పారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో ఏం చేశామో వైట్ పేపర్ రిలీజ్ చేస్తామన్నారు. దమ్ముంటే చర్చకు రావాలని వైసీపీ నేతలకు సవాల్ విసిరారు.

టీడీపీ నేతలపై కేసులపై కేసులు పెడుతున్నారని నారా లోకేశ్ ఆరోపించారు. ఎలాంటి తప్పుచేయకపోయినా చంద్రబాబును జైలులో పెట్టారని తెలిపారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య విషయాన్ని ప్రస్తావించారు. బాబాయ్‌ను చంపింది ఎవరు? అని ప్రశ్నించారు. జగన్ పాలనలో అంత బాదుడే బాదుడే అని విమర్శించారు. పన్నులు విపరీతంగా పెంచేశారని మండిపడ్డారు.




ఓటమి ఖాయమని తేలడంతో జగన్ కొత్త స్కీమ్ తీసుకొచ్చారని నారా లోకేశ్ సెటైర్లు వేశారు. ఒక నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలను మరో చోట పోటీ చేయిస్తున్నారని అన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు కోసం తాసిల్దారులు స్థలాల పరిశీలన చేయండి.

## -జర్నలిస్ట్ హౌసింగ్ స్కీం జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 12:
జిల్లాలోని అర్హత ఉన్న జర్నలిస్టులకు ప్రభుత్వ ఉత్తర్వుల నెం. 535 లోని మార్గదర్శకాల మేరకు ఇళ్ళ స్థలాలను మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో ప్రభుత్వం జర్నలిస్టులకు అందజేస్తున్న హౌస్ సైట్స్ కు సంబంధించి జర్నలిస్ట్ హౌసింగ్ స్కీం జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎ. పద్మజ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు మాట్లాడుతూ జి.ఓ.ఎం.ఎస్ నెంబర్ 535 లో ఉన్న అన్ని నిబంధనలను పాటించి అర్హత ఉన్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు జిల్లాలో అర్హత ఉన్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో పనిచేస్తున్న జర్నలిస్టులు, ఫ్రీలాన్సర్స్, వెటరన్ పాత్రికేయులకు ప్రభుత్వ ఉత్తర్వులలో పొందుపరిచిన అర్హతలు, నిబంధనల ప్రకారం దరఖాస్తులు పూర్తి చేసిన వారికి హౌస్ సైట్స్ కేటాయిస్తామన్నారు. 5 సంవత్సరాల అక్రిడేషన్ అనుభవం కల్గిన వారిని కమీషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, విజయవాడ వారు గుర్తించి పంపిన ప్రాథమిక జాబితాను పరిశీలించిన అనంతరం తుది జాబితా మేరకు ఇంటి స్థలాలివ్వడం జరుగుతుందన్నారు.

సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్, విజయవాడ వారి కార్యాలయం నుంచి ప్రాథమిక వెరిఫికేషన్ జరిగి జిల్లాకు 328 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. జిల్లాకు వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ ఆదేశాల మేరకు సంబంధిత జాబితాను ఆయా నియోజకవర్గాల తహసిల్దార్ లకు పంపించి పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. అనంతరం అర్హత ఉన్న వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించేందుకోసం అవసరమైన ప్రభుత్వ భూములు లేదా అసైన్మెంట్ ల్యాండ్, పట్టా భూములను గుర్తించి గురువారం లోగా నివేదిక ఇవ్వాలని కలెక్టర్ సంబంధిత ఆర్డిఓలను ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.



ఈ సందర్భంగా జిల్లా స్థాయి మీడియా జర్నలిస్ట్ హౌసింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులు అందరికీ స్థలాలు ఇవ్వాలని కోరారు. వరుసగా ఐదేళ్లు అక్రిడిటేషన్ ఉండి ఏదైనా కారణం చేత ఈ ఏడాది అక్రిడిటేషన్ రాకపోతే వారిని కూడా పరిగణలోకి తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఐఅండ్ పీఆర్ డిపిఆర్ఓ మల్లికార్జునయ్య, డోన్ ఆర్డీఓ మహేశ్వర రెడ్డి, నంద్యాల, ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయాల అడ్మినిస్ట్రేటివ్ అధికారులు, కలెక్టరేట్ బి. సెక్షన్ సూపరింటెండెంట్ జ్యోతి రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బిజెపి పార్టీ నుంచి నంద్యాల బిజెపి నాయకులకు అభినందనలు

## -పల్లెకు పోదాం 220 కార్యక్రమాలతో బిజెపి ఘనత.
## -విగ్రహ ప్రతిష్ట,శివ పార్వతుల కళ్యాణం జన్మ ధన్యం.









ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 12:
రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి పార్టీ నిర్వహించిన పల్లెకు పోదాం విజయవంతం చేసిన నంద్యాల బిజెపి నాయకులకు రాష్ట్ర బిజెపి నాయకులు అభినందనలు తెలిపారు.నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు అధ్వర్యంలో బిజెపి అధిష్టానం పిలుపుమేరకు కార్యకర్తలు ఐక్యమత్యంగా పల్లెకు పోదాం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం పల్లెకు పొడం అనే కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు.నంద్యాల నియోజకవర్గంలో 281బూతుల్లో 220 కార్యక్రమాలు చేయడంతో రాష్ట్ర బిజెపి అభినందనలు తెలపడం సంతోషంగా వుందని అన్నారు.నంద్యాల నియోజకవర్గంలోని బిజెపి కార్యకర్తలు అందరూ సమిష్టి కృషితో పల్లెకు పోదాం కార్యక్రమం విజయవంతం చేసిన అందరికీ పేరు,పేరున ధన్యవాదాలు తెలిపారు.అనంతరం కె.కె.ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి హాజరయ్యారు.అనంతరం నాగమయ్య,వినాయక విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్నారు.శివ పార్వతుల కళ్యాణం కళ్ళారా చూడడం జన్మ ధన్యం అయిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కసెట్టీ కృష్ణ మూర్తి,చంద్రశేఖర్,పశువుల శివ సాయి,బాల ముని,ఉపేంద్ర నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ప్రధాన కూడలిలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయకపోతే రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వానికి బుద్ధి చెబుతాం.

## -బీసీ, ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీ ,విద్యార్థి యువజన, ప్రజా, సంఘాల డిమాండ్.

## -త్వరలోనే రిలే నిరాహారదీక్షలు చేపడుతాం ప్రజా సంఘాల డిమాండ్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 12:
నంద్యాల జిల్లా ప్రధాన సెంటర్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వెంటనే ఏర్పాటు చేయాలని న్యాయవాది మరియు బీసీ ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, విద్యార్థి యువజన, సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంకిరి రామచంద్రుడు మరియు విద్యార్థి జేఏసీ నాయకులు వేణుమాధవ్ రెడ్డి, మాబు ,మనోహర్, నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వంకిరి రామచంద్రుడు మాట్లాడుతూ.. కొన్ని సంవత్సరాల నుంచి నంద్యాల జిల్లాలో ప్రధాన సెంటర్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని ఎన్నిసార్లు ధర్నాలు, రాస్తరోకోలు నిరాహార దీక్షలు, వినతి పత్రాలు ఇచ్చిన కూడా అధికారులు,ప్రజాప్రతినిధులు నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తున్నారు. దీని వెనకాల అంతర్యం ఏమిటి అని బీసీ, ఎస్సీ, ఎస్టీ ,మైనార్టీ, విద్యార్థి ,యువజన, ప్రజా ,సంఘాలు డిమాండ్ చేస్తున్నారు ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు ,,వెంటనే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో రిలేనిరాహార దీక్షలు చేపడుతామని వారు హెచ్చరిక తెలియజేశారు.








# కుక్కలకు ఉన్న విలువ మనుషుల ప్రాణాలకు లేదా.?

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 12:
నంద్యాల పట్టణంలో కుక్కలు సైరా విహారం చేస్తున్నాయని చేస్తున్నాయని ఇప్పటివరకు ఒక నంద్యాల పట్టణంలోని వందలాది చిన్నారులను వృద్ధులను కుక్క ల కాటుకు గురయ్యారని దీనికి మీకు సాక్ష్యం కావాలంటే నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రికార్డు పరిశీలించాలని అని అన్నారు ఉదయం మధ్యాహ్నం పాఠశాలలకు పోయే విద్యార్థులకు కుక్కలు వెంటాడుతున్నాయని సాయంత్రం అయిందంటే గుంపు గుంపులుగా దాడులు చేస్తున్నాయని మహిళలు చిన్నపిల్లలు వృద్ధులు భయభ్రాంతులకు గురవుతున్నారని దీని మీద అనేకసార్లు సామాజికమధ్యంలో ఎలక్ట్రానిక్ మీడియాలో రోజు ప్రసారం అవుతున్న పట్టించుకోని అధికారులు కుక్కలపై ఏమన్నా దాడి జరిగితే మీ పై కేసు నమోదు చేస్తామని నంద్యాల మున్సిపల్ కమిషనర్ చెప్పడం ఆశ్చర్యకరంగా ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుక్కలకు ఉన్న విలువ మనుషుల ప్రాణాలకు లేదా అని ప్రశ్నించారు కదా కొన్ని సంవత్సరాల నుంచి ఇలాంటి కుక్కల దాడులు జరుగుతున్న పట్టించుకోని అధికారులు వారికి పట్టణ ప్రజల ప్రాణాలపై విలువ లేదా మేము మనుషులమే మా ప్రాణాలు కాపాడండి.



# వైయస్ షర్మిల రెడ్డిని విమర్శిస్తే ఊరుకోం.

## - కాంగ్రెస్ పార్టీలో చేరిన గోళ్ళ రాజేష్.

## - పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించిన డిసిసి అధ్యక్షులు లక్ష్మీ నరసింహా.





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 13:
వైయస్ షర్మిల రెడ్డిని విమర్శిస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ హెచ్చరించారు. నంద్యాలకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గోళ్ళ రాజేష్ సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈయనకు జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్, పార్లమెంట్ అబ్జర్వర్ బండి జకరయ్యలు పార్టీ కండువాను కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇస్తుందని వారు పేర్కొన్నారు. టిడిపి, జనసేన, బిజెపిలు కలిసిపోయాయని, వారికి ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్లేనని, కావున కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన గోళ్ల రాజేష్ మాట్లాడుతూ గతంలో తాను కాంగ్రెస్ వాదినేనని, కాంగ్రెస్ పార్టీ లౌకిక పార్టీ అని, బిజెపి మతతత్వ రాజకీయాలకు చరమగీతం పాడాలంటే రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల మోహన్ రావు , జిల్లా ఉపాధ్యక్షులు బోయ రమణ , అబ్దుల్ రెహ్మాన్ , మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# 200 మంది స్పందన అర్జీదారులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.

## - ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా రెవెన్యూ అధికారిని పద్మజ.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 12:
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ , జిల్లా కలెక్టర్ డాక్టర్ కే శ్రీనివాస్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారము స్పందన అర్జీదారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే అందులో భాగంగా ఈరోజు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా రెవెన్యూ అధికారిని శ్రీమతి పద్మజ ముఖ్యఅతిథిగా హాజరై స్పందన అర్జిదారులకు ఆహారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్ భాష , రెడ్ క్రాస్ డిఎఫ్ఓ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిని అర్జీదారుల కోసం రెడ్ క్రాస్ వారు చేస్తున్న కార్యక్రమాన్ని అభినందించారు.



# ఎన్నికల నోటిఫికేషన్ వస్తే జగన్ వెంట ఎవరూ ఉండరు.

**- జగన్ బస్మాసురుడి లాంటి వ్యక్తి - రాష్ట్రాన్ని గంజాయి రాష్ట్రంగా సీఎం జగన్ మార్చారు**

**- ప్రతి ఇంటికి ఓటు ఫర్ సీబీఎన్ కార్యక్రమం - మాజీ మంత్రి ఫరూక్, యువ నేత భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 12:




ఎన్నికల నోటిఫికేషన్ వస్తే జగన్ రెడ్డి వెంట ఎవరూ ఉండరని ఎమ్మెల్యే లతో పాటు అనేక మంది వైసిపీ నాయకులు టీడీపీ లోకి క్యూ కడతారని మాజీ మంత్రి, నంద్యాల నియోజకవర్గం ఇంచార్జి ఎన్ ఎం డి ఫరూక్ అన్నారు. జగన్ రెడ్డి భస్మాసురుడి లాంటి వాడని తన నెత్తిపైన తానే చేయి పెట్టుకున్నాడని వ్యాఖ్యానించారు. సోమవారం తెలుగుదేశం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఐదేళ్ళుగా యువతకు జగన్ ప్రభుత్వం చేసింది ఏమి లేదన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టు అయినప్పుడు యువత ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన లు చేశారన్నారు. ఐటి రంగాన్ని అభివృద్ధి చేసి.. అనేక మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారని అందుకే చంద్రబాబు నాయుడు అరెస్టు అయితే ఐటీ ఉద్యోగులు రోడ్డెక్కారాని గుర్తు చేశారు. చంద్రబాబును సీఎం చేసుకునేందుకు 18 ఏళ్లు నిండిన నూతన యువత ఓటర్లుగా నమోదు అయ్యారన్నారు. ప్రతి కొత్త ఓటర్ మొదటిసారిగా ఓటు వేయబోతున్న ఓటర్ ను కలుసుకొని టీడీపికి ఓటు వేయాలని,చంద్రబాబును సీఎం చేసుకోవాలని వివరిస్తామన్నారు. టిడిపి యువనేత, ఓట్ ఫర్ సిబిఎన్ నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ భూమా జగత్ విఖ్యత్ రెడ్డి మాట్లాడుతూ వై ఎస్ జగన్ ముఖ్యమంత్రి అయితే ఏటా 2.35 లక్షలు ఉద్యోగాలు ఇస్తామంన్నారని అధికారంలోకి వచ్చాక జాబ్ క్యాలండర్ ను మరిచారని విమర్శించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవన్నారు.తెలుగుదేశం ప్రభుత్వంలో విద్యార్థులకోసం బెస్ట్ అవేలబుల్ స్కీమ్, విదేశీ విద్య, ఫీజు రియంబర్స్ మెంట్ వంటి కార్యక్రమాలు చేపట్టి పేద మధ్య తరగతి విద్యార్థులు కార్పొరేట్ స్థాయిలో చదువుకునే అవకాశాలు కల్పించామన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో వైసిపీ ప్రభుత్వం వచ్చాక అన్ని స్కీమ్ లను ఎత్తివేసి అనేక మంది విద్యార్థులను విద్యకు దూరం చేస్తుందని భూమా జగత్ విఖ్యత్ రెడ్డి విమర్శించారు. డిగ్రీ, పీజీ లు చదివిన విద్యార్థులకు వాలంటీర్లుగాను, బ్రాందీ షాప్ ల్లో ఉద్యోగాలు కల్పించి ఇవే ఉద్యోగాలు అన్నట్లు జగన్ రెడ్డి చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. రాష్టాన్ని గంజాయి రాష్టంగా మార్చి యువతను గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలుగా తయారు చేస్తున్నారని జగన్ ప్రభుత్వంపై మండి పడ్డారు. ఉద్యోగాలు ఇవ్వకుండా ప్రభుత్వం ఇచ్చే రెండు వేలు, వేయిపైన యువత ఆధారపడేలా చేస్తుందని విమర్శించారు. చంద్రబాబు నాయుడు సీఎం అయిన వెంటనే యువతకు ప్రత్యేక స్కీమ్ ఏర్పాటు చేస్తామని, 20 లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత నారా లోకేష్ తీసుకుంటున్నారని తెలిపారు. ఉద్యోగం రాని నిరుద్యోగ యువతకు 3 వేల రూపాయలు నిరుద్యోగ భృతి కల్పిస్తామన్నారు. త్వరలో జరుగనున్న ఎన్నికల్లో యువత అలోచించి ఓటు వేయాలని, అత్యధిక శాతం యువ ఓటర్లు ఓటర్ గా నమోదు చేసుకున్నారని, వీరందరు మొదటి సరిగా ఓటు వేయబోతున్నారని భూమా విఖ్యత్ పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ఓటు ఫర్ సీబీఎన్ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంను ప్రతి నియోజకవర్గం లోని ప్రతి ఇంటికి తీసుకెళ్లి ఓటర్లను కలుస్తామని భూమా విఖ్యత్ రెడ్డి తెలిపారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి తాతి రెడ్డి తులసిరెడ్డి మాట్లాడుతూ రాష్టం అభివృద్ధి జరగాలంటే నారా చంద్రబాబు నాయుడు సీఎం కావాలని, ఎపిజే అబ్దుల్ కలాం వంటి మైనార్టీ వ్యక్తిని రాష్ట్రపతిగా చేసిన ఘనత చంద్రబాబు నాయుడిదన్నారు. జగన్ పాలనలో యువత పైన తప్పుడు కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నరన్నారు.విలేకర్ల సమావేశంలో తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్, మాజీ కౌన్సిలర్లు శివ శంకర్ యాదవ్, కృపాకర్,టీడీపీ నాయకులు గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు



# కాకతీయ హై స్కూల్ పై చర్యలు తీసుకోవాలి.

**-కాకతీయ హై స్కూల్ కి హాస్టల్ అనుమతి ఉందా?**

**-ఓర్వకల్లు మండల విద్యాశాఖ అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్న వైనం.**

ఆంధ్ర ప్రగతి ఓర్వకల్లు ఫిబ్రవరి 12:

ఓర్వకల్లు మండల కేంద్ర పరిధిలోని కాల్వ బుగ్గ లో ఉన్న కాకతీయ హై స్కూల్ నిభందనలకు విరుద్ధంగా నడుస్తుంది అని అన్నారు.అనంతరం రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ (అర్ వి ఎఫ్ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్ మాట్లాడుతూ కాకతీయ హై స్కూల్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అధిక మొత్తంలో విద్యార్థుల నుంచి ఫీజులు వసూల్ చేస్తుందని ఆరోపించారు.కాకతీయ హై స్కూల్ విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు లేకున్నా అన్ని వున్నాయి అని విద్యార్థులకు మాయమాటలు చెప్పి రేకుల షెడ్యూలో విద్యార్థులకు పాఠాలు చెబుతూ విద్యార్థులను అలాగే విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని తెలిపారు.అదెవిదంగా ఓర్వకల్లు మండల విద్యా శాఖ అధికారులు ఇవన్నీ తెలిసిన కూడా ఎందుకు వారిపై చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు స్కూల్ లో చేరక ముందు ఒక ఫీజు అని చెప్పి చేరాక విద్యార్థుల నుంచి స్పెషల్ ఫీజులు వసూల్ చేస్తుందని విద్యా శాఖ అధికారులు వెంటనే విచారణ చేసి చర్యలు తెసుకోవాలని కోరారు. స్కూల్ లోనే బుక్స్, ఐడేంటి కార్డ్ యూనిఫాం కోనుక్కోవాలని విద్యార్థులను వేధిస్తున్నారని తెలిపారు. విద్యా శాఖ నిబంధనల ప్రకారం 25 శాతం పేద విద్యార్థులకు ఫీజు మినహాయింపు ఇవ్వాలని ఉన్న వాటిని వదిలేసి ఇష్టా రాజ్యాంగ ఫీజులు వసూల్ చేస్తున్నారు అలాగే కాకతీయ హై స్కూల్ కు ఫైర్ సర్టిఫికేట్, ఫెసిలిటీ. లైబ్రరీ. హాస్టల్ అనుమతి లేకున్నా వున్నాయని విద్యా శాఖ అధికారులకు దొంగ పత్రాలు చూపించి విద్యా శాఖ అధికారుల కళ్ళు కప్పుతున్నారని తెలియజేశారు. కాకతీయ హై స్కూల్ పై చర్యలు విద్యా శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే స్కూల్ లో అర్హత లేని టీచర్స్ తో విద్యార్థులకు బోధన చేస్తున్నారని ఇది నిబంధనలకు విరుద్ధమన్నారు అలాగే ఫీజు నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించి వాళ్ళ ఇష్టా రాజ్యాంగ ఫీజులు దండుకుంటు విద్యార్థుల తల్లితండ్రులను జలగళ్ళ రక్తం పీల్చుతున్నారు తెలిపారు విద్యా శాఖ అధికారులు యాజమాన్యం పై పూర్తి స్థాయిలో విచారణ చేసి తక్షణమే కాకతీయ హై స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దశల వారీగా కార్యక్రమాలు నిర్వహిస్తాం అని అన్నారు. చర్యలు తీసుకొని యెడల విద్యా శాఖ అధికారి కార్యాలయం ముట్టడిస్తామని అలాగే స్కూల్ ముందు ప్రత్యక్ష ఆందోళనలు కూడా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగన్న.నాగరాజు. వంశీ రామ్.తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లో ఇన్పుట్ సబ్సిడీ బీమా పరిహారం

# రైతులకు పంట రుణమాఫీ చేయాలి.

ఆంధ్ర ప్రగతి ఓర్వకల్లు ఫిబ్రవరి 12:

ఓర్వకల్లు మండల రెవెన్యూ కార్యాలయం ముందు కరువు సాయం చేపట్టాలని రుణమాఫీ చేయాలని బీమా పరిహారం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా జరిగినది ధర్నాకు రైతు సంఘం మండల కార్యదర్శి చంద్రబాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న ఏపీ రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి ఎస్ మధుసూదన్ సిఐటియు మండల అధ్యక్షులు జి శ్రీధర్ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చాంద్ బాషా లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ మాట్లాడుతూ.. జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి ఇంతకాలం అయినా ఇప్పటివరకు సహాయక చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు రైతు కౌలు రైతు వ్యవసాయ కార్మికులు వ్యవసాయ రంగం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నాయో దీన్ని బట్టి అర్థమవుతుందని విమర్శించారు ఈ సంవత్సరం ఖరీఫ్ రబీలో అత్యల్ప వర్షపాతం నమోదు కావడంతో 70% కు మించి పంటలు సాగు కాలేదని వేసిన పంటలు కూడా పూర్తిగా దెబ్బతిని ఎండిపోయాయని దీనివల్ల రైతులు తలకు మించిన అప్పులు తెచ్చి వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టి ఇన్పుట్ సబ్సిడీ ఎకరాకు 20 వేల రూపాయలు ఇవ్వాలని మరియు పంటల బీమా నష్టపరిహారం డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయాలని రైతుల పంట రుణాలను రెండు లక్షలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులు సాగు చేసుకున్న భూములకు పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరారు. కరువు సాయక చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం చేస్తే దశల వారి ఆందోళన చేపడుతావని తాసిల్దార్ కార్యాలయం దిగ్బంధనం హైవే రోడ్డు దిగ్బంధనం కలెక్టరేట్ ముట్టడి వంటి కార్యక్రమాలు చేపడతామని రామకృష్ణ హెచ్చరించారు.ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ కార్మికులు చిన్నా సహకార రైతులు పనులు లేక గుంటూరు బెంగళూరు వివిధ ప్రాంతాలకు మూటలు సర్దుకుని గ్రామాలు ఖాళీ చేసి వలసలు వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి సహాయక చర్యలు చేపట్టకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ పని దినాలు పెంచుతున్నట్లు జిల్లా కలెక్టర్ స్టేట్మెంట్ ఇచ్చిన అది అమల్లోకి రాలేదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే 200 రోజులు ఉపాధి పనులు



కల్పించి 600 వేతనం ఇవ్వాలని వలసలను నివారించి తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం స్వీకరించిన తాసిల్దారు మీ యొక్క విజ్ఞాపనను ప్రభుత్వానికి వెంటనే పంపుతానని ఉయ్యాలవాడ గ్రామంలో పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇచ్చేదానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఉయ్యాలవాడ గ్రామంలో ఏర్పాటు చేయాలన్న సోలార్ కాంటూ విషయం కలెక్టర్ దృష్టిలో ఉన్నదని ఇప్పటికే రైతులు దీన్ని వ్యతిరేకిస్తున్నట్లు గ్రామసభ కూడా తీర్మానం చేసినట్లు తెలిసినదని కలెక్టర్ కూడా రైతులకు అనుకూలంగా ఉన్నారని తెలిపారు.

# కరెంటు స్తంభాలకు విద్యుత్ వైర్లను కనెక్షన్స్ ఇవ్వాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 12:



నంద్యాల పట్టణంలో ఆరవ వార్డు జగజ్జనని నగర్ ఫస్ట్ లైన్ లో నాలుగు నెలల క్రితం స్తంభాలను వేశారు. కానీ ఒక స్తంభంనకు లైన్లను కనెక్షన్ ఇవ్వలేదని, ఒకచోట గుంతను త్రవ్వడం జరిగింది. కానీ అక్కడ స్తంభమును వేయలేదని ఈ సమస్యను పరిష్కరించాలని డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ కమిటీ ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమంలో సోమవారం డిఆర్ఓ పద్మజ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ కార్యాలయం పైన విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని చిన్నపిల్లలు వికలాంగులు పైకి వెళ్తే గాన ప్రాణహాని కలిగే అవకాశం ఉందని, రాబోయే కొన్ని రోజులలోనే ఎలక్షన్ కోడ్ ఉంటుందని ఎలక్షన్ కోడ్ వచ్చే లోపల ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని డి ఆర్ ఓ పద్మజ ని ఆయన కోరారు. డి ఆర్ వో పద్మజ మాట్లాడుతూ ఈ సమస్యను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి వికలాంగులకు, ప్రజలకు ఎలాంటి ప్రమాదం కలగకుండా చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శి ఎల్లయ్య, సభ్యులుమద్దిలేటి, రవి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి

**-రూ.12.96 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణ**

సత్తెనపల్లి

నియోజకవర్గంలోని పట్టణం,సత్తెనపల్లి, రూరల్

నకరికల్లు మండలానికి చెందిన 8 మంది లబ్ధిదారులకు రూ.12.96 వేల విలువైన చెక్కులను అంబటి స్వయంగా అందించారు. సోమవారం నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేదవర్గాలకు ఆర్థిక భరోసా కల్పించేలా ముఖ్యమంత్రి సహాయనిధి తోడ్పాటు అందిస్తుందని, ఆరోగ్యశ్రీ జాబితాలో లేని వ్యాధులకు ముఖ్యమంత్రి సహాయనిది ఎంతగానో దోహదపడుతుందని ఆయన వివరించారు. బాధితుల ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.


పట్టణానికి చెందిన షేక్ మీరాకు రూ 75 వేలు, సాయిబోయిన కృపావతి రూ 36వేలు , పాకాల పాడు



కు చెందిన కాల్వపల్లి వెంకట వెంకటేశ్వర రెడ్డి రూ. 6 లక్షలు ,మారేళ్ళ మల్లేశ్వర రెడ్డి రూ.1.50 లక్షలు, కాసా రామకృష్ణ రూ 60 వేలు, కోదారి సుబ్బారావు 1.60 లక్షలు, మాదాల శ్రీను రూ. 85 వేలు, తుమ్మల చెరువు హొసనుమంతారావు రూ.1.30 లక్షలు మొత్తం రూ. 12,96 లక్షల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, బాసు లింగారెడ్డి, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలకా జైపాల్, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు

# స్వచ్ఛమైన నీరు అందించడమే లక్ష్యం.

**-సర్పంచ్ డి హుసేన్ బి గర్రప్ప.**



ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల ఫిబ్రవరి 12: మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో క్రమం తప్పకుండా నీటిని శుద్ధి చేస్తున్నట్లు సర్పంచ్ దూదేకుల హుసేన్ బి గుర్రప్ప పేర్కొన్నారు. కోటపాడు గ్రామంలోని గ్రామీణ నీటి సరఫరా ఓవర్ హెడ్ ట్యాంక్ లు స్మాల్ స్టోరేజ్ ట్యాంకుల శుభ్రతను క్రమం తప్పకుండా శుద్ధి చేస్తూ స్వచ్ఛమైన నీరు అందించడమే లక్ష్యంగా కోటపాడు గ్రామ పంచాయతీ అహర్నిశలు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ దూదేకుల హుసేన్ బి గుర్రప్ప మాట్లాడుతూ కోటపాడు గ్రామ ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని క్రమం తప్పకుండా క్లోరినేషన్ బ్లీచింగ్ ద్వారా నీటి శుద్ధి చేస్తున్నామన్నారు. నీటి వల్ల వచ్చే వ్యాధులను తరిమికొట్టేందుకు ప్రత్యేక ప్రణాళిక ద్వారా తగిన చర్యలు చేపడుతున్నామన్నారు. గ్రామీణ నీటి సరఫరా తో పాటు గ్రామంలో శుద్ధ జల కేంద్రాన్ని సైతం ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు శుద్ధ జలం అందిస్తున్నట్లు సర్పంచ్ దూదేకుల హుసేన్ బి గుర్రప్ప గ్రామ నాయకులు వంకదార సుబ్బ సత్యనారాయణ తెలియజేశారు.

# లంబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శ్రీశైలం అటవీశాఖ రేంజ్ కార్యాలయం ముందు ధర్నా

ఆంధ్ర ప్రగతి శ్రీశైలం ఫిబ్రవరి 12: శ్రీశైలం రేంజ్ అటవీశాఖ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగినది లంబాడి హక్కుల పోరాట సమితి శ్రీశైలం నియోజకవర్గం అధ్యక్షులు హనుమాన్ నాయక్ ఈ ధర్నాలో పాల్గొని ప్రసంగించారు మా లంబాడి వ్యక్తి అయినా దేశవత్ బొడ్క నాయక్ అనే వ్యక్తి గత 13 సంవత్సరాల నుండి అటవీశాఖ శ్రీశైలం రేంజ్ పరిధిలో ప్రొటెక్షన్ వాచర్ గా కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ పద్ధతిలో విధులను నిర్వహిస్తున్నారు. ఇతనిని గత సంవత్సరం పైబడి విధుల నుండి తొలగించారు ఎందుకు తొలగించారు వివరణ ఇవ్వడం లేదు. ఆటవిశాఖ ఉన్నత అధికారులను కలిసిన తరువాత వారు శ్రీశైలం యఫ్.అర్.ఓ.ని కలిసి మీ విధిలోకి చేరమని తెలిపారు .కానీ యాఫ్.అర్.ఓ. కనీసం అర్జీ కాపీని కానీ అప్లికేషన్ గాని తీసుకోవడం లేదు. బొడ్కా నాయక్ అనే వ్యక్తి మీద ఎటువంటి కేసులు లేవు అతనిని విదుల్లోకి తీసుకోమని స్థానిక ఎమ్మెల్యే గారు సిఫార్సు లేఖను కూడా అందించారు. అయినను పట్టించుకోవడం లేదు ఇతని వద్ద విధుల్లోకి తీసుకోమని స్థానిక ఎమ్మెల్యే ఇచ్చిన సిఫారసు లేఖ,స్థానిక శ్రీశైలం పోలీస్ స్టేషన్లో ఎటువంటి కేసులు లేవని పోలీసు వారు ఇచ్చిన లేఖ, లాయర్ నోటరీ నా మీద ఎటువంటి



కేసులైన ఉన్నచో విచారణ జరపవలసిందిగా పోలీసు వారికి పెట్టుకున్న లేఖ, ఎస్టీ కమిషనర్ ఇచ్చిన సిఫారసు లేఖ, ఇవన్నీ ఉన్నా కానీ బోడ్కా నాయక్ ను విధుల్లోకి తీసుకొని శ్రీశైలం రేంజర్ నరసింహులు మీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.అదేవిధంగా అనేక పత్రికల్లో అవినీతి ఆరోపణలు వచ్చినప్పటికీ అతనిపైన ఎటువంటి చర్యలు ఉన్నతాధికారులు తీసుకోవడం లేదని మేము భావిస్తున్నాము.శ్రీశైలం రేంజ్ పరిధిలో ఐదు సంవత్సరాలు పైబడి ఇక్కడే ఉండటం ఎటువంటి బదిలీ చేయకపోవడం అతనికి అవినీతి చేసే అవకాశం ఎక్కువగా ఉన్నది. ఎస్. టి మరియు ఎస్సీ కులాలకు చెందిన కాంటాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఎటువంటి కారణం లేకుండానే విధుల్లో నుంచి తొలగించడం జరిగినది. ఇటువంటి అధికారిపై ఉన్నత స్థాయి అధికారులు చిత్తశుద్ధితో పనిచేసే అధికారులను నియమించి విచారణ జరిపించి ఇతర పై కఠిన చర్యలు తీసుకోవాలని మరియు దేశవత్ బోడ్క నాయక్ మరియు కొంతమంది ఎస్సీ ఎస్టీ కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి డిమాండ్ చేస్తుంది.

# ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి సహకరించకుంటే చర్యలు తప్పవు.

ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 12: త్వరలో జరగనున్న అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి సహకరించకపోతే చట్ట పరంగా చర్యలు తప్పవని డి.ఎస్.పి రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. పల్లె నిద్రలో భాగంగా మండలంలోని సమస్యాత్మక గ్రామమైన సీతారామపురంలో సోమవారం రాత్రి గ్రామంలో పల్లె నిద్రలో భాగంగా పాల్గొన్న డి.ఎస్.పి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఆ సాంఘిక కార్యకలాపాలకు అర్హలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తీవ్రంగా హెచ్చరించారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన ఉపేక్షించేది లేదని చట్టపరంగా చర్యలు తీసుకోవడానికి ఎంతటి వారైనా పార్టీలకు అతీతంగా వెనుకాడ బోమని తీవ్రంగా హెచ్చరికలు జారీ చేశారు. గ్రామంలో ఇప్పటికే అలజడులు సృష్టించే వ్యక్తులు వారి వివరాలు సేకరించడంతోపాటు అలాంటి వారిని ప్రోత్సహిస్తున్న వారి వివరాలు కూడా తమ వద్ద సిద్ధంగా ఉన్నాయని పద్ధతి మార్చుకోకపోతే చట్టపరంగా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ శివ కుమార్ రెడ్డి మహానంది ఎస్ఐ నాగేంద్రప్రసాద్ పల్లె నిద్ర కార్యక్రమంలో సోమవారం రాత్రి పాలుపంచుకున్నారు



# స్పందన ఫిర్యాదులకు ప్రదాన్యత ఇవ్వండి.

## -స్పందన ఫిర్యాదులు పునరావృతం కాకుండా చట్ట పరిదిలో న్యాయం చెయ్యండి.

## -పోలీసు స్పందనకు 102 ఫిర్యాదులు. -జిల్లా ఎస్పీ. శ్రీ కె.రఘువీర్ రెడ్డి.

నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదిదారుల నుంచి నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి 102 ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండీ విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ గారు అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని ,స్పందన ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని ,స్పందన పిర్యదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని ఆదేశించారు.

ఈ స్పందన ఫిర్యాదులలో సివిల్ తగాదాలు,కుటుంబ కలహాలు,అన్నదమ్ముల ఆస్థి పంపకాలలో మనస్పర్ధలు మొదలగునవి ఉన్నాయి.

ఫిర్యాదులలో కొన్ని ........

1) నా కుమారులు నా పొలం బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించుకొని ఇంట్లో నుండి వెళ్ళి పొమ్మని అన్నం పెట్టకుండా మద్యం తాగివచ్చి నన్ను బాదపెట్టుచున్నారని నాకు న్యాయం చెయ్యందని వెలుగోడు మండలం రేగడగూడూరు గ్రామానికి చెందిన చాబోలు.జాషువా జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

2) నా కుమారుడు నాకు చెప్పకుండా నాకు హక్కుగా కల్గిఉన్న ఇంటిని వేరే వాళ్ళకు విక్రయించినాడని,నా జీవనం కొరకు కొంత డబ్బులు ఇప్పించగలరని బేతంచర్ల గ్రామానికి చెందిన పాపసాని.వెంకట లక్ష్మమ్మ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

3) నాకు రైల్వేలో ఉద్యోగము ఇప్పిస్తానని గుంతకల్లు గ్రామానికి చెందిన రవీంద్ర 04 లక్షలు తీసుకొని ఉద్యోగము ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేశాడని కొలిమిగుండ్ల మండలం కల్వటాల గ్రామానికి చెందిన షేక్ .గైబుషావలి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

4) నాభర్త ఇరిగేషన్ డిపార్ట్మెంట్ నందు పనిచేసేటప్పుడు నా భర్త యేసురత్నం మరియు అతని సహచర ఉథోగి వెంకట సుబ్బయ్య ఇద్దరు కలిసి బనగానపల్లికి చెందిన దేవేంద్ర గౌడ్ వద్ద




1.50,000/- రూపాయలు అప్పు తీసుకున్నారని నా భర్త చనిపోయిన తర్వాత నన్ను ఒక్క దానినే మొత్తం డబ్బులు కట్టమని కోర్టు నుండి నోటీసు పంపి నా భర్తకు రావసిన రిటైర్మెంట్ డబ్బులు రాకుండా ఆపివేసినాడని నాకు ముగ్గురు ఆడపిల్లలు బ్రతుకుదెరువు కష్టంగా ఉందని నాకు న్యాయం చెయ్యందని జిల్లా ఎస్పీ కికె.శాంత కుమారి ఫిర్యాదు చేశారు.నంద్యాల జిల్లా ఎస్పీ స్పందకు వచ్చిన ఫిర్యాదిదారులకు ఓంకారం ధేవస్థానం వారిచే భోజన వసతి ఏర్పాటు చేసినారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు స్పెషల్ బ్రాంచ్ సి ఐ ఎస్సై హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# పార్టీ నాయకుని ఇంట వివాహ వేడుకల్లో యువనేత డాక్టర్ కోడెల శివరాం...

సత్తెనపల్లి

తెలుగుదేశం పార్టీ నాయకులు, కోడెల కుటుంబానికి ఆప్తులు సోలనంబి వారి ఇంట వివాహ వేడుకల్లో సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరామ్ పాల్గొన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గం వెన్న దేవి తెలుగుదేశం పార్టీ నాయకుడు సోలోనంబి, పద్మనీల కుమారుడు రాజ్ కిరణ్, ప్రేమాల వివాహం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువ నేత డాక్టర్ కోడెల శివరామ్ నూతన వధూవరులను మనస్ఫూర్తిగా ఆశీర్వదించి భవిష్యత్తులో అన్యోన్యంగా జీవించాలని దీవించారు. కార్యక్రమంలో కోడెల ఇంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కోడెల అభిమానులు పాల్గొన్నారు.

# చిలక సత్యం కు నివాళులు అర్పించిన బొర్రా

సత్తెనపల్లి

ధూళిపాళ్ళ గ్రామ మాజీ సర్పంచ్ చిలక సత్యం పార్థివ దేహాన్ని సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు సందర్శించి, నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు సత్తెనపల్లి 7వ వార్డ్ కౌన్సిలర్ రంగశెట్టి సుమన్ జిల్లా ప్రచార కమిటీ బత్తుల కేశవ సత్తెనపల్లి మండల అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు నకరికల్లు మండల అధ్యక్షులు తాడువాయి లక్ష్మి శ్రీనివాస్ నకరికల్లు మండల ఉపాధ్యక్షుడు షైక్ రఫీ షైక్ ఖాసీం అంచుల ఉదయ్ భాస్కర్ కడియం అంకమ్మరావు గట్టు శ్రీదేవి షేక్ ఖాసిం తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# ఉప్పుతోళ్ల వారి పుష్పాలంకరణ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన తులసి ధర్మ చరణ్.

సత్తెనపల్లి

ఉప్పుతోళ్ల రవికృష్ణ, అనిత ల కుమార్తె జాహ్నవి పుష్పాలంకరణ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన వేద సీడ్స్ ఇడి తులసి ధర్మ చరణ్, యండి పి చంద్రశేఖర్, అడ్వకేట్ సి హెచ్ శివరామకృష్ణ,కార్తీక్ ఇన్ఫ్రా యండి సదనం హరి, రోటరీ క్లబ్ జోనల్ చైర్మన్ బెల్లంకొండ నాగ సాయి ప్రసాద్, ఉప్పుతోళ్ల వెంకటేశ్వర్లు, శ్రీలక్ష్మి, హరి, సాంబశివరావు, వేద సీడ్స్ స్టాఫ్, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ప్రకాశం ఎస్పీకి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు

## - ప్రజలు, పోలీసు యంత్రాంగం అందించిన సహకారం మరవలేను - ప్రకాశం జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్









ఒంగోలు,

ప్రకాశం జిల్లాలో రెండు సంవత్సరాల 7 నెల పాటు వినూత్న కార్యక్రమాలతో ప్రజలకు ఉత్తమ పోలీసింగ్ సేవలందించడంలో, సిబ్బంది సంక్షేమంకు కృషి చెయ్యడంలో తనదైన ముద్ర వేసుకొని సాధారణ బదిలీలలో భాగంగా తిరుపతి జిల్లాకు ఎస్పీగా వెళు తున్న ఎస్పీ మలిక గర్గ్ ఐపీఎస్ కి, గుంటూరు రేంజ్ ఐజీపి పాలారాజు మరియు పోలీసు అధికారులు ఘనంగా ఆత్మీయ వీడ్కోల పెరేడ్ నిర్వహించి ఎస్పీని పూలమాలలు, గజామాల మరియు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ముందుగా పెరేడ్ కమాండర్ నుండి గౌరవవందనం స్వీకరించి, పెరేడ్ పరిశీలన అనంతరం ప్లటూన్ ల వారీగా సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించి వారి నుండి ఆత్మీయ వీడ్కోలు తీసుకున్నారు. అనంతరం పోలీసు కవాతు వాహనంలో పెరేడ్ గ్రాండ్ నుండి క్యాంపు ఆఫీస్ వరకు ఎస్పీని ఓపెన్ టాప్ జీపుపై ఊరేగించి పూల వర్షం కురిపించారు. పోలీసులు వాహనాన్ని జిల్లా అధికారులు అందరూ తాళ్లతో లాగి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్ మాట్లాడుతూ 2 సంవత్సరాల 7 నెలల కాలంలో చేపట్టిన ప్రతి కార్యక్రమానికి పోలీస్ అధికారులు, సిబ్బంది అందించిన సహకారం అభినందనీయమని, బదిలీల్లో భాగంగా ప్రకాశం జిల్లా నుండి బదిలీ అవుతున్నప్పటికీ మీ యొక్క సేవలను ఎన్నడు మరువలేనన్నారు. శాంతి భద్రత, నేరాల నియంత్రణ, బందోబస్తు, తుపాను సమయంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా సిబ్బంది కృషి పోలీసుల సేవ తత్వానికి అద్దంపట్టాయని, గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా ముద్దాయిలకు శిక్షలు, ఎలక్షన్ విధులు, మిస్సింగ్ మొబైల్ గుర్తించుట, సిబ్బంది సంక్షేమం, రోడ్డు ప్రమాదాలు నియంత్రణ, ఎన్ఫోర్స్మెంట్, అవార్డ్స్ మరియు వినూత్న కార్యక్రమాలు ఇవన్నీ చేపట్టాలంటే అది కేవలం నా ఒక్కడి కృషి కాదని, మనం అందరం కలిసికట్టుగా పనిచేసి అందువల్లే ఈ విజయవంతమైన ప్రయాణం సాధ్యమైందని అన్నారు. దీనికి హెూంగార్డు స్థాయి నుంచి అడిషనల్ ఎస్పీ వరకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు అని తెలిపారు. జిల్లా వదిలి వెళ్లినప్పటికీ ఎప్పుడు ఏ సాయం కావాలన్నా తన పరిధిలో చేయడానికి సిద్ధంగా ఉన్నానని, మీరు ఎప్పటికి నామదిలో ఉంటారని సాధారణంగా బదిలీలు సర్వసాధారణమని అయిన అందరిని వదిలి వెళ్ళడం బాధగా ఉందని భావోద్వేగానికి లోనయ్యారు. రెండు సంవత్సరాల 7 నెలల పాటు సహకరించిన జిల్లా కలెక్టర్ కి, ప్రజలకు, పాత్రికేయులకు, ఇతర శాఖల అధికారుల వరకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్) ఎస్ వి. శ్రీధర్ రావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, డిఎస్పీ లు, సీఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అంబటి

ముప్పాళ్ల

ముప్పాళ్ళ మండల పరిధిలోని నార్నెపాడు గ్రామంలో శతవార్షిక క్రీస్తు రూపాంతర చర్చి ప్రతిష్ట మహెూత్సవంలో రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు పాల్గొన్నారు. ముందుగా సంఘ కాపరులు, పెద్దలు అంబటి రాంబాబు కు ఘన స్వాగతం పలికారు. అనంతరం మందిరంలో ప్రత్యేక ప్రార్థన లు నిర్వహించి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి అందించిన క్రీస్తు మార్గంలో పయనించటం మంచిదన్నారు. ఫాదర్ శీలం బాబురావు సందేశం ఇచ్చారు ప్రతిష్ట మహెూత్సవాన్ని పురస్కరించుకొని మందిరాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. గ్రామమంతా ఆధ్యాత్మిక పండుగ వాతావరణం నెలకొంది.కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, సంఘస్తులు, తదితరులు పాల్గొన్నారు

# అవినీతి పై నిరంతర పోరాటం చేస్తా

## - జై ఆంధ్ర ( జై భారత్ ) అనకాపల్లి జిల్లా సహాయ కార్యదర్శి కే లోవరాజు

అనకాపల్లి

పర్యావరణం మీద తన రాజీలేని పోరాటంలో భాగంగా మాకవరం గ్రామంలో మంత్రి అమర్నాథ్ అండదండలతో రెచ్చిపోయిన యస్ జి యక్స్ మినరల్స్ స్టోన్ క్రషర్ కు 8కోట్లు రూపాయలు ఫైన్ వేయించిన జై ఆంధ్ర అనకాపల్లి జిల్లా సహాయ కార్యదర్శి మరియు అనకాపల్లి మండలం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కోనేటి లోవరాజు మరియు గ్రామ జనసైనికులకు అభినందనలు తెలియజేశారు

# విప్పల శ్రీనివాస రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన అంబటి

ముప్పాళ్ల

ముప్పాళ్ళ మండలం దమ్మాలపాడు గ్రామానికి చెందిన విప్పల శ్రీనివాస్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు వారి కుటుంబాన్ని పరామర్శించి మంత్రి అంబటి!